
# నిజాయితీ నీ-చోటెక్కడ?

-కోకా విమలకుమారి

అమావాస్యరోజులు ప్రకృతిమాతనల్లటిదుస్తులు ధరించి వికృతరూపం దాల్చింది- కన్నుపొడిచినా కానరాని గాఢాంధకారం, చేతిలోటార్చిలైటుతో కట్టుకొన్న పంచనుపైకెగగట్టి ఎన్నోప్రయాసలకోర్చి అతికష్టంమీద ఆరెండంతస్థుల భవనంలోని గదిలోకి ప్రవేశించాడు



ఏకాంబరం, ఆనిశ్శబ్ద నిశీధిలో టార్చిలైటు వెలుగులో అతడికళ్ళు ఆత్రంగా వెతికేయి- ఆ కళ్ళలో ఓ మెరుపుమెరిసి మాయమయింది అతడు వచ్చినపని పూర్తి చేసుకొని గోడదూకేడు- "దొంగ!.... దొంగ!.... అంటూ అరుపులు ఆవీధిఅంతా అలుముకున్నాయి- తన వంట్లోని ఓపికనంతా ఊపిరిగా చేసుకొని పరుగెడుతున్నాడు ఏకాంబరం-అయినా లాభం లేకపోయింది.

"దొంగవెధవా! కన్నంవేయాలనిఎన్నాళ్ళుగా ప్లాన్ వేస్తున్నావ్? తలదన్నే వాడొకడుంటే తాడిదన్నేవాడు మరొకడుంటాడని తెలుసుకో! ఖాకీబట్టలోడ్ని నన్నే మోసం చేద్దామనుకున్నావురా? నడువ్ పోలీస్ స్టేషన్ కి—" అంటూ లాఠీతో మోకాళ్ళపై ఓ గట్టిదెబ్బ వేశాడు పోలీసు గవరయ్య- ఏకాంబరం మొహంలో నిర్లక్ష్యం కళ్ళలో నిర్లిప్తత చోటుచేసుకు

న్నాయి గవరయ్య కళ్ళల్లోకి తీక్షణంగా చూసేడు-"గాడిదకొడకా? తగుదునమ్మాఅని రిక్షావాడికి సాక్ష్యమిచ్చి మొన్నటిదాకా జైల్లో ఉన్నావ్ ఇంకా చాల్లేదన్నమాట? ఈగొలుసు పట్టుకెళ్ళి ఎన్నాళ్ళు బతుకుదామనుకున్నావ్? నీ బతుక్కి శ్రీకృష్ణ జన్మస్థానమే ప్రాప్తిలే పద! అంటూ ఏకాంబరం చేతులకు బేడీలు తగిలించాడు గవరయ్య—ఏకాంబరంచూపులు శూన్యంలోకి ప్రసరిస్తున్నాయి-అతడి పాదాలు మాత్రం ముందుకు నడిపిస్తున్నాయి- నలభై అయిదేళ్ళ ఏకాంబరంలో వయసుకుంచిన వార్ధక్యం తొంగిచూస్తోంది.

మరునటిరోజు కోర్టులో ప్రవేశపెట్టబడిన ఏకాంబరం కాళ్ళపైన చేతి(వేళ్ళపైన లాఠీ ముద్రించిన ఎర్రటి చారికలు అతడి నేరానికి ప్రతీకలుగా మెరుస్తున్నాయి శాంతిసదన్ యజమాని లోకనాధంగారి తరపున్యాయవాది భగవద్గీతను ఏకాంబరంముందుంచాడు-దేవుని ఎదుట ప్రమాణంచేసి అంతానిజమే చెబుదామని ఉంది. కాని ఈ న్యాయస్థానం నిజం చెప్పనివదుబాబూ! చెప్పిన నిజాన్ని నిప్పుతో తగలెట్టేస్తుంది—అందుకే బాబూ! అర్ధగంట సేపు ఆయాసపడి కోర్టువారితో వాదించేకంటే లాఠీలో ళ్ళు లాక్కోగా మిగిలిన కొనూపిరిని కొన్నాళ్ళు నిలుపుకోవాలని ఆశగావుంది. నన్నేదించకండి బాబూ? తలవాల్చి మౌనంగా నేలవైపుచూస్తూ నిలిచాడు ఏకాంబరం.

లోకనాధంగార్ని కోర్టులో ప్రవేశపెట్టవలసిందిగా కోర్టువారు ఆదేశించారు. "దేవుని మీద ప్రమాణంచేసి అంతా నిజమేచెబుతాను అబద్ధంచెప్పను" ఏకాంబరం అనబడే రౌడీ వెధవ ఆరుమాసాలుగా అప్పుడప్పుడు నన్ను ఫోనులో బెదిరించి ఫలానాచోటుకు డబ్బు పంపించమనియు లేకపోతే ఒక్కగానొక్క కొడుకు నాశౌరిని హత్యచేస్తానంటూ బెదిరించేవాడు. అతడి బెదిరింపులకు లొంగపోయేసరికి రాత్రి నాబిడ్డను పొట్టన పెట్టుకోవడానికి. అందినవరకు దోచుకోవడానికి నాఇంట్లోప్రవేశించాడు. మా అదృష్టం బాగుండి నాబిడ్డకు మెలకువ రావడంతో ఒక్క గొలుసుతోనే దొంగ గోడదూకి పారిపోసాగాడు-కోర్టువారు ఇలాటి బందిపోటుదొంగల్ని వదిలితే నన్నూ నాబిడ్డనేగాక ఇంకా ఎన్నో ప్రాణాలను తీసుకోగలడు—కనుక ఏకాంబరమనబడే దొంగ వెధవకు యావజ్జీవకారాగారశిక్ష విధించవలసిందిగా కోర్టువారిని కోరుతున్నాను" అంటూ ముగించాడు లోకనాధం— విచారణ మరునటి రోజుకు వాయిదా వేయబడింది.

అన్నంముందుకూర్చున్నశౌరి తల్లిమొహంలోకి చూసేడు— "ఏంనాయనా! అలా ఉన్నావేం? వంట్లోబాగాలేదా—నుదుటిమీద చెయ్యివేసి ఆప్యాయంగా తలనిమిరింది ప్రమీలాదేవి అమ్మా! నిన్నొకప్రశ్న అడుగుతాను జవాబు చెబుతావా. ఆర్తిగా అన్నాడు శౌరి-ఏమిటిరా— ఈరోజు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నావ్? సాయంకాలం కాలేజ్‌లో గొడవేమైనా జరిగిందా? ఆదుర్దాగా అడిగింది తల్లి-లేదమ్మా! కోర్టుబోనులో నిలబడి చెప్పేవాళ్ళంతా నిజమే చెబుతారంటావా? అమాయకంగా అడిగేడుశౌరి "కొంతమంది నిజం చెబుతారు- మరికొంత మంది అబద్ధంచెబుతారు, అవన్నీ మనంపట్టించుకోకూడదురా- అనునయంగా అంది- "అమ్మా! నువ్వు చదువుకున్నదానివి. నామీద నమ్మకమున్నదానివి- అబద్ధం ఆడవుకదూ?" ఎందుకిలా మాట్లాడుతున్నావ్? ఏంలేదమ్మా— నీకు తెలియకుండా నే నొ క త ప్పు చేశాను. "రాత్రి నీడెయిరీ చదివేసు-నన్ను క్షమించమ్మా." ప్రమీలాదేవి మొహం కాంతిహీనమైంది. "బాబూ? అంటూ శౌరిని హృదయానికి హత్తుకుంది తూలిపడబోయిన తల్లిని మెల్లగా నడిపించుకుంటూ వెళ్ళి మంచంమీద పడుకోబెట్టి మొహంమీద నీళ్ళుచల్లెడు-

అలా అస్తమానం అమ్మపక్కలో చేరక పోతే పోయిచదువుకోకూడదూ? అప్పుడేలోపలకువచ్చిన లోకనాధం మాటలతోలేచిగదిలోకి వెళ్ళబోయాడు శౌరి—"ఇదిగో ఇప్పుడే చెబుతున్నాను- నేను చెప్పిన మాటలు గుర్తున్నాయిగా- రేపుకోర్టువారు నిన్ను ప్రశ్నించినప్పుడు అక్షరాలా ఆదేచెప్పు- ఆ దొంగవెధవ నీ మెళ్ళోని గొలుసుకాజేసి నిన్ను కత్తితోపొడవబోయాడని చెబుతావ్‌కదూ? సమాధానంగా తలూపి తన గదిలోకి వెళ్ళాడు.

మరునటిరోజు కోర్టువారి ఆదేశం ప్రకారం శౌరి బోనులో నిలబడి ప్రమాణంచేస్తున్నాడు దేవుని యెదుట ప్రమాణంచేసి అంతా అబద్ధమేచెబుతాను నిజంచెప్పను—"వ్వాట్ నాన్సెన్స్ ముద్దాయి మెంటల్‌గా మాట్లాడుతున్నాడు" లాయర్ రంగనాధం అసహనంగా అరిచేడు "అవునండీ! నాకు మెంటలే. దేవుని మీద ప్రమాణం చెయ్యమన్నారుచేశాను. మాప్లీడరుగారు జరిగినవాస్తవానికి వ్యతిరేకంగా అంతా అబద్ధమే చెప్పమన్నారు. మా నాన్నగారుకూడా అదేమాట-ఇంక కోర్టువారికి నిజంఎలా చెప్పమంటారు? "సరే మీరు నిజం చెప్పమంటున్నారు కనుక మళ్ళీ దేవునిమీద ప్రమాణం చేసి అంతా నిజమేచెబుతాను.

"లోకనాధం అనబడే ఈలక్షాధికారి నన్ను పెంచుకున్నతండ్రిగా ప్రమీలాదేవి తనప్రేమను పంచిఇచ్చిపెంచినతల్లి దొంగగాముద్ర వేయబడిన ఏకాంబరం నాకన్నతండ్రి- మా తాతగారు చనిపోక ముందుచేసిన పదివేలరూపాయల అప్పుకు వడ్డీలకువడ్డీకట్టి నలభై వేలు బాకీగామార్చి మా తాతగారిచేత వేలిముద్ర వేయించిన భూషయ్య అనే అరవై ఎకరాల ఆసామీ వెట్టిచాకిరిపేరుతో నా తండ్రిరక్తం త్రాగుతూ నాతల్లి శీలాన్నిచెరచి బలితీసుకున్నాడు. తనబిడ్డకూడా తనభర్తలా వెట్టిచాకిరీ కోరల్లోచిక్కి శల్యమైపోకూడదని చనిపోయా

అలా రాను


"నువు రోజూ ఆఫీసుకు ఆలస్యంగా వస్తున్నావేం?" కోపంగా అన్నాడు ఆఫీసర్

"సారీ రేపు అలా రాన్సార్"

"ఏం అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలవు?"

"రేపు శెలవుపెడుతున్నాను" చెప్పాడు గుమస్తా.

బి.వి.ఎస్. బాబు
(తెనాలి)



నాతల్లి నాతండ్రిని కోరిన ఆఖరికోరిక- తన బిడ్డ భవిష్యత్తు బంగారుబాటలో పయనించాలని సంతానంలేని లోకనాథంగార్కి- ఒక్కసైపకూడా ఆశించకుండా రెండేళ్ళ చిరుతప్రాయంలోనే నన్నప్పగించారు నాతండ్రి- అప్పుడప్పుడు తనబిడ్డను కంటితో చూసుకునే భాగ్యం కలుగజేయమని ఒకే ఒకకోర్కె కోరేదు నాతండ్రి. అందుల కంగీకరించిన లోకనాథంగారితో కొన్నాళ్ళకు స్వార్థం ప్రబలింది నాతండ్రిని ఆఇంటిచాయలకు రావద్దని నిర్బంధిస్తూ పోలీసురిపోర్టిస్తాననియు రౌడీలతో కొట్టిస్తాననియు బెదిరించారు హోదాకలిగిన లోకనాథంగారు-నాక్షేమమే తనక్షేమంగా తలచిన నాకన్నతండ్రి చివరకు ఈఊరువిడిచి దూరంగా వెళ్ళడానికి నిర్ణయించుకొని నాతల్లిదండ్రులు బాల్యంలో నాకుతీయించిన ఫోటో ఒకే ఒకచిన్న ఫోటో....నామెళ్ళోని గొలుసు లాకెట్‌లో బంధించబడిన ఫోటో గురించి దొంగిలించడానికై అర్ధరాత్రి గోడదూకి నా గదిలోకి ప్రవేశించాడు-ముద్దాయి ఓచక్కని కట్టుకథ అల్లి నటిస్తున్నాడు యువరానర్! లాయర్ రంగనాథం అందుకున్నాడు-"చివరిసారిగా ప్రమీలాదేవిగార్కి- నాతండ్రిరాసిన లేఖ. ప్రమీలాదేవిగారి డెయిరీ చదివితే కోర్టువారిని నిజంతెలియగలదు-అంటూ చేయిచాచి తల్లివేపుచూసేడు శౌరి-తనచేతిలోని డెయిరీని కోర్టువారికందించింది ప్రమీలాదేవి-కోర్టువారు చదివే డైయిరీలోని విషయాలు వింటున్న శౌరి రెండుచేతులతో తన చెవులు మూసుకున్నాడు-ఇంతవరకు తనుకోర్టులో విన్నవించిన దానికి పూర్తి విరుద్ధంగా నగిషీ చెక్కినట్లున్నాయి. వకీలీ డెయిరీలోని అసత్యాలు- వినలేక తన శ్రవణనాడులు బ్రద్దలవుతున్నట్లనిపించింది శౌరికి-ప్రమీలాదేవి మొహంలోకి చూశాడు- ఆమె తలవంచినేలపైపు చూస్తోంది-లాయర్ చేతిలో ఉన్నగొలుసు లాకెట్‌లో ఆంజనేయస్వామిఫోటో అమర్చబడిఉంది. శౌరి గుండెలోతుల్లోనుండి ఉవ్వెత్తున ఎగసిపడిన కెరటం చెల్లాచెదురై అశ్రురూపంలో అతడి కళ్ళనుండి జాలువారుతోంది-

స్వార్థం నీడలో కడకు పెంచిన తల్లి ప్రమీలాదేవి కూడా నన్ను మోసంచేస్తుందనుకోలేదు-డెయిరీని దాని నిజంకప్పితుచ్చాలనుకునే పెంచిన ప్రేమముందు లాఠీదెబ్బలతో చిందిన రక్తంతోదాగిన నిజాయితీనెరిగిన నా కన్నతండ్రి ప్రేమవెలకట్టలేనిది కన్నబిడ్డ భవిష్యత్తుకై తరతరాలుగా తరలివస్తున్న పెట్టిచాకిరీకి దానిపై కన్నతల్లికిచ్చిన మాటనిలబెట్టుకోవడానికై బిడ్డనుతన బిడ్డగాచెప్పుకోలేని దౌర్భాగ్యంతో నిప్పులాంటి నిజాయితీతో పోరాటంసలిపిన కన్నతండ్రి తిండికిపేదవాడయినా నీతికిగొప్పవాడుబాబు- మీరేసేశిక్షనీతికే గాని నాతండ్రికి కాదు. జైలుగదుల్లో నీతి నాలుగుగోడలమధ్య పడినలిగి పోతుండబట్టే అవినీతిస్వేచ్ఛగా కోర్టుఆవరణలో ఆడుకుంటోంది బాబూ! డబ్బుకు దా సో హ మ య్యే న్యాయం దర్పానికి తలవంచే ధర్మం నాకొటి. అమాయకుల్ని బలిచెయ్యడానికా? లేక ఏకాంబరంలాంటి నాకన్నతండ్రిని కాలరాయడానికా వేర్ యీజ్ జస్టిస్? ఐ వ్యాంట్ జస్టిస్? నా కన్నతండ్రికి న్యాయంచేకూర్చండి ప్లీజ్! లెట్ మిగో విత్‌మై బ్లడ్ రిలేటెడ్ ఫాదర్ "ఓ మై గాడ్" నీవైనా నిజంచెప్పుతండ్రీ....?అంటూ ఆవేశంతో తూలిపడబోయిన శౌరిని ప్రక్కగదిలోకి తీసుకు వెళ్ళారు. లోకనాథం ఆదేశం మేరకు పెథడ్రిన్ ఇంజక్షన్ ఇవ్వబడింది. ఏకాంబరం కళ్ళలో ఏహ్యభావం చోటుచేసుకుంది. మొహంలో అనుభవం నేర్పినపాఠం తాలూకూ జవాబుదొరకని అనేక ప్రశ్నలు క్వశ్చన్‌మార్కులా నిలబడిపోయాయి.

కోర్టువారికి లభించిన సాక్ష్యాలాధారంగా సదరు ఏకాంబరం దొంగతనం చెయ్యడమే గాక హత్యాప్రయత్నానికి పాల్పడినందున సదరు ముద్దాయికి యావజ్జీవ కారాగారశిక్ష విధించడమైనది ఏకాంబరం చూపులుశూన్యంలో నిలిచాయి- "నిజాయితీ నీచోటెక్కడ?" అతడి అంతరాత్మ ఘోషించింది.

## వెళ్ళంపాతుకున్న ప్రేమ

స్విట్జర్లాండ్‌లో డేవిడ్‌డెల్విస్ అనే రైతు తనపొలంలో చిలకడదుంపలు నాటి పంటచేతికొచ్చే సమయానికి పీకి చూసుకుంటేఫోటోలో కనిపిస్తున్న ఆకారంలో రెండు అపూర్వదుంపలు బయటపడ్డయ్. దుంపలు రెంటినీ ప్రదర్శనకుపెట్టి టికెట్లమ్మి జేబుల్నింపు కుంటున్నాడు.

